ప్రజా సేవకుడు సీఎం జగన్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజా సేవకుడు నిరంతరం సమస్యలపై దృష్టి సారించే నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందిస్తూ ప్రజాసంక్షేమ నినాదంగా ముందుకు తీసుకెళుతున్న అందరి సమస్యలు తమ సమస్యగా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఎంపీడీవో తాతపూడి సుకుమార్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి, వైఎస్ఆర్‌సిపి నాయకులు వెంకట్రామయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం, బాపట్ల జిల్లాలు

వరిలో మద్దతు ధరకు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : వరిలో మద్దతు ధరను పొందాలంటే నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా ఆయన బుధవారం తురకపాలెం గ్రామంలో పర్యటించి వరి పండించే రైతులకు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలంటే పాటించవలసిన సూచనలపై పాంప్లెంట్ల సహాయంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధివిధానాల ప్రకారం ధాన్యం కొనుగోలులో తేమశాతం, రంగు మారిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం తదితర వాటిలో అన్ని రకాల నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుందని దీనిని పొందాలంటే తప్పనిసరిగా రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, ఈసిఓ అంజిరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

- సానా రమణారెడ్డి పిలుపు

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సాన రమణారెడ్డి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చింతలపాలెం లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించి 50 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కాశిరెడ్డి కాలనీలో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సానా రమణారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. 2024లో తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత ప్రతి కార్యకర్త ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవీంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, చెంచు రెడ్డి, సిద్ధార్థరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, లక్ష్మయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదినోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిపారు. ఎంపీపీ దంపతులు, వైసీపీ నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఆడ పడుచులకు భరోసా కల్పిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగనన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుతూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌దేవానంద్, జడ్పీటీసీ సుధాకర్, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, పి.మూర్తయ్య, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా భారీ కేకును కట్‌చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. రాష్ట్ర ప్రజలకు సేవకుడిగా మారి సుస్థిర పాలన అందిస్తున్న జగనన్న మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని క్రిష్టారెడ్డి కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపీటీసీలు నాగరాజు, నాగరాజు, తమ్మనేని సుబ్బారెడ్డి, నూనె వెంకటరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, గోనా జాకోబు, గుడిపాటి నాసరయ్య, కొంగలేటి మోషే, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా శ్రీపతి సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేతుల మీదగా విజయవాడలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధుల సమావేశంలో బాధ్యతలు స్వీకరించారు. శ్రీపతి సతీష్ మాట్లాడుతూ శ్రీపతి కుటుంబం 46 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతుందని, తన విద్యార్థి దశలో ఎన్ ఎస్ యు ఐ లోను,ఉమ్మడి ప్రకాశం జిల్లాకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశానని, ఇకమీదట నా శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. శ్రీపతి సతీష్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పోలీసులకే సవాల్

- ఉప్పుగుండూరులో మరో చోరీకి యత్నం
- పోలీసులకు చెప్పి మరి తిరుపతి వెళ్లిన బాధితులు

దొంగలతో బెంబేలు

ఇటీవల దొంగల కదలికపై 'విశాలాంధ్ర'లో ప్రచురితమైన కథనం

పగలగొట్టిన తాళాన్ని చూపుతున్న బాధితుడు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పిల్లి గుడ్డిదైతే ఎలుక నడ్డి చూపించిన చందంగా నాగులుప్పలపాడు మండలంలో శాంతిభద్రతల పరిస్థితి ఉంది. శాంతిభద్రతలపై పోలీసులు దృష్టి సారించకపోవడం, రాజకీయ సమన్వయంలో బిజీగా ఉండడంతో దొంగలు రెచ్చిపోతున్నారు. దొంగతనాలపై కనీసం ఎస్‌ఐ స్థాయి అధికారి కూడా విచారణకు రాకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. తాజాగా ఉప్పుగుండూరు గ్రామంలోని జడ్పీ పార్క్ వీధిలో బెల్లం పూర్ణచంద్రరావు నివాసంలో దొంగలు చోరీకి విఫల యత్నం చేశారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన బెల్లం పూర్ణచంద్రరావు స్థానికంగా ధనియాల వ్యాపారం చేస్తుంటారు. ఆయన ఆదివారం కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్లారు. అయితే మండలంలో ఉన్న దొంగలు భయంతో.. ముందుగా గ్రామంలోని మహిళా పోలీస్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో సదరు మహిళా పోలీస్ కూడా పోలీస్ స్టేషన్‌కు తెలియజేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆయన తిరుపతి నుంచి బుధవారం ఇంటికి వచ్చారు. ఇంటి వరండా గేటు తాళం పగలగొట్టి ఉంది, ఇంటి చుట్టూ దొంగలు తిరిగిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆ మేరకు ఆయన పోలీసులకు సైతం సమాచారం ఇచ్చారు.

వరుస దొంగతనాలతో బెంబేలు : పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్న సంగతి తెలిసిందే ఈ మేరకు 'విశాలాంధ్ర'లో రెండు పర్యాయాలు కథనాలు సైతం ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. 5 రోజుల క్రితం కూడా ఉప్పుగుండూరు గంగమ్మ హోటల్ కూడలిలో రాత్రివేళ ఓ బైకు చోరీకి దుండగులు యత్నించారు. ఆ క్రమంలో పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసు వాహనం అక్కడికి వచ్చింది. అనుమానస్పదంగా ఉన్న వారిని ప్రశ్నించింది. అయితే పోలీసులు రావడం గుర్తించి వారు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఇక ఈ నెల రోజుల్లో ఉప్పుగుండూరులో కుట్టు మిషన్ చోరీ జరిగింది. నాలుగు రోజుల క్రితం ఒక బాలుడిని ఉప్పుగుండూరు కిడ్నాప్ చేసి నాగులప్పలపాడు వదిలేశారు. మరో ఇంట్లో చోరీ, అమ్మనబ్రోలులో చోరీ జరిగాయి. ఒమ్మెవరంలో రెండు గొలుసు దొంగతనాలు జరిగిన సంగతి తెలిసిందే. ఇవన్నీ స్థానికులకు పోలీసులకు తెలిసినప్పటికీ పోలీస్ రికార్డు లోకి మాత్రం ఎక్క లేదు.

విచారణకు ఎస్సైస్థాయి అధికారి వెళ్లాల్సి ఉన్నా :

అమ్మనబ్రోలులో జరిగిన ఘటనలో ఎస్సై స్థాయి అధికారి వెళ్లకపోవడం గమనార్హం. కేసులను చేదించే క్రమంలో పోలీసులు సిసి ఫుటేజ్ పరిశీలించడం, సెల్ ఫోన్ నెట్ వర్క్ ద్వారా అనుమానిత నెంబర్లను ట్రాక్ చేయడం, ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించడం, సీరియల్ దొంగతనాల్లో వేలిముద్రలు పోల్చుకోవడం, అనుమానిత ప్రాంతంలో ప్రత్యేకంగా రెక్కీ నిర్వహించడం లాంటి ప్రక్రియను పోలీసులు అనుసరిస్తారు. అయితే రెండు నెలలుగా జరుగుతున్న దొంగతనాల విషయంలో కనీసం ఇలాంటి ప్రక్రియ కానరావడం లేదు. బాధితులు ఎవరన్నా ఫిర్యాదు చేస్తే వారిని యక్ష ప్రశ్నలతో వారిని వేధించడం గమనార్హం ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో బాధితురాలు బంగారం పోయిందని పేర్కొనగా బిల్లులు తీసుకురావాలని కోరడం గమనార్హం. గతంలో కొన్న బంగారానికి ఇప్పుడు బిల్లులు ఎక్కడ తెస్తామంటూ సదరు బాధితులు లబోదిబోమటం కోస మెరుపు. మరో కేసులో బాధితురాలు నిందితుల ఆనవాళ్లు అనుమానితుల పేర్లు చెప్పినా కూడా.. పోలీసులు విచారించిన దాఖలాలు లేవు. ఇక మరో చోరీ కేసులో సీసీ ఫుటేజ్‌లో దొరికే అవకాశం ఉందని బాధితురాలు వెల్లడించినప్పటికీ పోలీసులు ఆ ప్రయత్నం చేయలేదు. దీంతో దొంగలు అంటేనే ప్రజలు వణికి పోతున్నారు పోలీస్ స్టేషనుకు పోవాలంటే మరింత హడలి పోయే పరిస్థితి ఉండటం గమనార్హం. రూరల్ సీఐ రాంబాబుని వివరణ కోరగా ఆయా ఘటనలకు సంబంధించి తమకు సమాచారం అందలేదన్నారు. నాగులుప్పలపాడు ఎస్‌ఐని సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామాల్లో నిఘా పెంచుతామన్నారు. కేసులపై దృష్టి సారిస్తామన్నారు.

సీఎంగా జగన్ ఉంటే రాష్ట్రం సుభిక్షం

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : దేశములోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఆంధ్రప్రదేశ్ సుభిక్షితముగా ఉండాలంటే ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని కనిగిరి ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌ల ఆధ్వర్యంలో స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను కోసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు బుర్ర మధుసూదన్ యాదవ్ తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరములో రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. పోలీస్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మానసిక పుత్రికైన సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో మరో అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా రాష్ట్ర ప్రజలందరిపై ఉందన్నారు. వైస్ ఎంపీపీలు షేక్ రషీద్, గంధం యేసు రత్నం, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కల్లూరి రామిరెడ్డి, మండల కో ఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, ఎంపీటీసీలు ఆకుపాటి వెంకటేష్, అబ్దుల్ పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు జగన్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజా నాయకుడు జగనన్నని సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం రిబ్కా, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని గుడిపాటిపల్లి సచివాలయంలో జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాప బత్తిన నాగేశ్వరరావు, సేవాదళ్ అధ్యక్షులు నల్లబోతుల చెన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

'క్విస్'లో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్త దాన శిబిరంను కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విభాగం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి హనుమంతరావు అధ్యక్షత వహించారు. కళాశాల ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పి.శంకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ రక్తద శిబిరంను రిమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి మనస్వి, లాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, శ్యామల నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేశారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిడమా నూరు సూర్య కళ్యాణ చక్రవర్తి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను నీర్వహితులను పేరు పేరున అభినందించారు. ఎన్.ఎస్.ఎస్ హెడ్ జయకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ శ్రావణ్ పర్యవేక్షించారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పీఆర్ అతిథి గృహంలో రక్త దాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా మొదటి ఎమ్మెల్యే కెపి, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు హబీబుల్లాలు రక్త దానం చేశారు. ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నేత జగన్ మోహన్ రెడ్డి అని, అటువంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా జరిగిన రక్త దాన కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన రావడం హర్షణీయ మని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కేక్ కట్ స్వీట్స్ వైసీపీ అభిమానులకు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ యమ్. షంషీర్ అలీభేగ్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు హబీబుల్లా మున్సిపల్ చైర్మన్ చిర్లం చెర్ల బాల మురళి క్రిష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె. ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ, రాష్ట్ర బిసి జనసభ ప్రధాన కార్యదర్శి పిఎల్పీ యాదవ్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు బొగ్గు రవి చెన్నారెడ్డి, పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శులు బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, పట్టణ వైసీపీ వాణిజ్య కమిటీ అధ్యక్షులు రామదగు రమేష్, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సెట్టి నాగేశ్వరరావు, దారివేముల హర్షిత బాబి, దూదేకుల ప్రసాద్, చాటకొండ చంద్ర, వైసీపీ నాయకులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి,మాజీ జడ్పిటీసీ జవ్వాజి రంగారెడ్డి, నాయకులు నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరం వైద్యులు పిచ్చిరెడ్డి పర్యవేక్షణలో జరిగింది.

ఘనంగా సీఎం జగన్ జన్మదినం

సీఎస్‌పురం

కొనకనమిట్ల

పీసీపల్లి :

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సీఎస్‌పురం, ఉప్పలపాడు, అయ్యలూరివారిపల్లి గ్రామాల్లో స్థానిక సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు సచివాలయం వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్‌సిపి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటయ్య వైఎస్ఆర్‌సిపి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పెదచెర్లోపల్లి పెదయిర్లపాడు వైఎస్ఆర్ భవనం నందు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎంపీపీ జఘన్య, జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి మండల కన్వీనర్ బొర్రారెడ్డి పెదఅలవలపాడు మురుగమ్మి గ్రామాలలో ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు అందరూ ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. మండల ఎంపీపీ జఘన్య జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం మురుగమ్మి ఎంపిటిసి సతీష్ కుమార్ కన్వీనర్ బొర్రారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కుల మతం వర్గ విభేదాలు లేకుండా వాలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు ముందుగా నాగులప్పలపాడు కూడలిలోనే ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్‌బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరూ అందరికీ పంచిపెట్టారు. అనంతరం మండల ఎంపీపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని టీజేఆర్ సుధాకర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు ఎనగంటి పిచ్చిరెడ్డి, తూమ్మల బ్రహ్మానంద రెడ్డి, పోలినేని కోటేశ్వరరావు, అన్నేం వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, కంచర్ల సుధాకర్, జెట్టి శ్రీనివాసులు, ఎంపీటీసీ లు పొద పవన్, మున్నంగి వెంకట్రావు, తాటి అనురాధ, ఉసురుపాటి రాజు, పాలపర్తి రత్తయ్య, ఇస్తర్ల అంజయ్య, ఘట్టమనేని అశోక్, ఝాన్సీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పొట్టేటి అశోక్, బోలె అంజనేయులు, పురం అంజనేయులు, దాకా అంజిరెడ్డి, చిన్నం సురేష్, పేరాల చెన్నకేశవులు పాల్గొన్నారు.

నాగులప్పలపాడు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

EP.15/2018 in O.S.No:122/2012

కొల్లి వెంకట బాలక్రిష్ట - D.H.R

V/s

తురక పద్మావతి - JDR

వేలం ప్రకటన

పై నెంబరు EP షెడ్యూల్డ్ ఆస్తిని DHR బాకీ రాబట్టి నిమిత్తం ఘనమైన కోర్టులో తేది: 18-01-2023 ఉదయం 10.30ని॥లకు బహిరంగ వేలం వేయుటకు కోర్టువారు నిర్ణయించడమైనది. ఈ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, మార్కాపురం సబ్‌రిజిస్ట్రేషన్, మార్కాపురం మున్సిపాలిటీ సర్వేనెంబర్:410, డోర్ నెంబరు .1-203 ఇ-162బి దగ్గర, 110 చదరపు గజాలు out of 192 చ॥గజాలలోని ఫ్లాట్ నెం :15 with RCC బిల్డింగ్ Under Construction హద్దులు. తూర్పు :ఫ్లాట్ నెంబర్ 19 స్థలం, దక్షిణం : ఫ్లాట్‌నెంబర్ 14 స్థలం, పడమర : 20 అడుగుల రస్తా, ఉత్తరం : ప్రతివాది బిల్డింగ్ ఫ్లాట్ నెంబరు :16 తూర్పు-పడమర: 66 అడుగులు, ఉత్తరం-దక్షిణం :15 అడుగులు వెరసి. 110 చదరపు గజాలు ఇందులో ఉన్న RCC బిల్డింగ్, బేరింగ్ సర్వీస్ నెం : 21975, బోరు మోటార్.

మార్కెట్ విలువ : రూ.14,96,000/-

అమీనా విలువ : రూ.25,00,000/-

విలువ రూ : 18,00,000/-

వేలం తేది : 18-1-2023

ఫరదర్ హియరింగ్ : 25-1-2023

(కోర్టువారి ఉత్తర్వులతో)

E. శారద అడ్వకేట్

మార్కాపురం, ప్రకాశంజిల్లా.

రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెదఅలవలపాడు మురుగమ్మి రైతు భరోసా కేంద్రాలను కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ వెంకటరమణ మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తనిఖీ చేశారు. ఆయా గ్రామాలలో మినుము ఇతర దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ 33 శాతం కన్నా ఎక్కువ దెబ్బతిన్న పంటలు మాత్రమే పంట నష్ట జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని 33 శాతం కన్నా తక్కువ దెబ్బతిన్న పంటలకు పంట నష్టం అమలు కాదని తెలియజేశారు. నేటి నుండి 26వ తారీకు వరకు సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రం సచివాలయాలలో దెబ్బతిన్న పంటల రైతులు వివరాలను పొందుపరచడం జరుగుతుందని అనంతరం గ్రామ కమిటీ విఆర్ఓ విఏఏ విహెచ్ఏ విఎస్ఏ మండల కమిటీ ఎంఏఓ తహసీల్దార్ సంతకాలతో పూర్తి నివేదికను జిల్లా వ్యవసాయ అధికారికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. విషయాన్ని మండలాల్లోని అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి విఏఏ వీఆర్వో రైతులు తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్‌లో కవులకు సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కొప్పోలులో కోర్టు ఉద్యోగి పొందింది వీరాస్వామి ఆధ్వర్యంలో 25వ వార్షిక సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎవరెస్ట్ శిఖర అధిరోహకులు, రిటైర్డ్ ఎస్పీ కాకుమాను రాజు శిఖామణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్న కవులకు సత్కారం జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి ఆజాదీ కా అమృత్ అవార్డు పొందిన ప్రజాకవి డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్‌ని శిఖామణి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. వీరితోపాటు దళిత కవులు దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, కత్తి కళ్యాణ్‌ని సన్మానించారు. తొలుత క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. దైవ సందేశం అనంతరం క్యాండిల్ లైట్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథి శిఖామణి మాట్లాడుతూ వీరాస్వామి క్రిస్మస్ వేడుకలు గత 25 ఏళ్ళుగా ఆనవాయితీగా ఘనంగా నిర్వహించడం, సమాజ చైతన్య జ్యోతులైన కవులకు తన చేతులతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

KBS Bank

Krishna Bhima Samruddhi Local Area Bank

REACHING THE UNREACHED

ఒంగోలు శాఖ

సి.ఐ.ఎస్.రీడింగ్ రూమ్ ఎదురు, కోర్టు సెంటర్, ఒంగోలు

బంగారు నగల వేలం నోటీసు

ఇందుమూలముగా తెలియచేయుట ఏమనగా ఈ దిగువ తెలిపిన వ్యక్తులు మా బ్యాంక్ శాఖనందు నగలు తాకట్టు పెట్టి తీసుకొన్న ఋణములు, రాబట్టుకొనుటకు 27-12-2022 మంగళవారం, మధ్యాహ్నం 3 గం॥లలోపు బ్యాంక్ ఆవరణంలో బహిరంగ వేలము వేసి వారి బకాయిలకు జమకట్టబడును. ఏ కారణమునైనా నోటీసులు అందనివారు ఈ ప్రకటనను నోటీసుగా భావించగలరు.

షరతులు :- 1) వేలంలో పాల్గొనదలసినవారు రూ. 10,000/-లు ధరావత్తు చెల్లించి వారి పేరున వేలము తారీఖు తేది 27-12-2022 మంగళవారం మధ్యాహ్నం 2 గం॥లలోపు నమోదు చేసుకొనవలెను. 2) ఎట్టి కారణం చూపకనే వేలము నిలుపుటకు, తిరస్కరించుటకు, బ్యాంక్ వారికి అధికారము కలదు. 3) వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. 4) ఈ వేలము ఖర్చులు క్రింది ఖాతాదారులే భరించవలెను. 5) నోటీసులు అందనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించగలరు.

ప.నెం.	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు / తండ్రి/భర్త చిరునామా	కట్టవలసిన మొత్తం+వడ్డీ
1	70903108328	రాములింగం ధనభాగ్యం W/o రాములింగం రమ్మపాలెం, ఒంగోలు.	రూ.22,300+వడ్డీ

ఇట్లు : బ్రాంచి మేనేజర్, ఒంగోలు బ్రాంచి

మెగా మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50 పుట్టినరోజు వేడుకలు ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. బుధవారం కనిగిరి పవిత్ర ఫంక్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా పేదలకు మేగా కార్పొరేట్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మెగా మెడికల్ క్యాంపులో సుమారు కనిగిరి నియోజకవర్గంలోని 3 వేల మంది రోగులు ఉచితంగా అంకాలజీ, పల్మనాలజీ న్యూరాలజీ,ఆర్థోపెడిక్, కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ వైద్య సేవలతో పాటు మందులను సత్యనారాయణరెడ్డి పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో సుమారు 200 మంది యువకులు వైసిపి నాయకులు రక్తదానం చేసి రికార్డు సృష్టించారు. వైద్య శిబిరంలో చింతలచెరువు అనుచరులు వాలంటీర్లుగా రోగులకు తగిన సహాయ సహకారాలు అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆయురా రోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం, వృద్ధులకు, అనాధలకు దుప్పట్లు పంపిణీ, 350 మంది పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చింతలచెరువు మాట్లాడుతూ రక్తం కృత్రిమంగా దొరికే వస్తువు కాదని రక్తదానం చేస్తే నలుగురికి ప్రాణదానం చేసినట్లు అని అన్నారు. మణిపాల్ హాస్పిటల్ సౌజన్య ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో అత్యధికమైన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నోటీ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గుర్తింపు టెస్టులను చేశారు. కనిగిరి నియోజకవర్గం ఆరు మండలాల నుంచి విచ్చేసిన రోగులను చింతచెరువు సత్యనారాయణ రెడ్డి పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 5000 మందికి అన్నదాన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మూలే గోపాల్ రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, తుర్కపల్లి సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, వెంకట్రావు, మాజీ అంజుమన్ కమిటీ కమిటీ అధ్యక్షుడు షేక్ లతీఫ్, అమర్నాథ్ రెడ్డి, ముత్యాల శీను, పందు, ఫణీంద్ర రెడ్డి, ఏఎంసి చైర్మన్ సరితరెడ్డి, వెలిగండ్ల మండల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండరెడ్డి, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రూ.కోటితో చర్చిల అభివృద్ధి : ఎమ్మెల్యే టీజేఆర్

కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : నియోజకవర్గంలో చర్చిల అభివృద్ధికి ఒక కోటి రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంతనూతలపాడులోని బ్లెస్సింగ్ ఏజీ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే టీజేఆర్ మాట్లాడుతూ చర్చిల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాస్టర్లకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు గుర్తు చేశారు. మండల పాస్టర్ల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.విలియమ్స్ పర్యవేక్షణలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్లకు దుస్తులను చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీన దుంపా చెంచిరెడ్డి జడ్పిటిసి దుంపా రమణమ్మ ఎంపీపీ బి.విజయ స్థానిక సర్పంచ్ డి.నాగమణి మద్దలూరు సర్పంచ్ బి శైలజ చర్చి పాస్టర్ వి.నీతిరాజు రొజ్ మేరీ పాస్టర్ అసోసియేషన్ సెక్రెటరీ కే తిమోతి పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర-చీరాల : చీరాల ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం హెచ్సిజీ ఎంఎస్ఆర్ కాన్సర్ సెంటర్ ఒంగోలు,గవర్నమెంట్ హాస్పిటల్ చీరాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని హెచ్ సిజి ఎంఎస్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శరత్ బాబు తెలిపారు. ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలలోపు హాజరు కావాలని పాత డాక్టర్ రిపోర్ట్లు ఉంటే తీసుకు రావాలని ఈ వైద్యశిబిరానికి డాక్టర్ వై.శివరామకృష్ణారెడ్డి హాజరవుతారని అన్నారు.

టీడీపీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-పామూరు : మండల యస్.సి సెల్ అధ్యక్షులు డోల శేషాద్రి , పట్టణ యస్.సి సెల్ అధ్యక్షులు యదాల మాలకొండయ్య బుధవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి బోల్లా మాల్యాద్రి చౌదరి కేకు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.మరియు పామూరు మండల టిడిపి కమిటీ, పామూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పడుచు మల్లి ప్రభాకర్ చౌదరి, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, యస్. కె ఖాజా రాంతుల్ల, మన్యం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, షేక్ గౌస్ బాష, ఆర్ ఆర్ రఫీ పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్వో ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు ఆళ్ల రామిరెడ్డి నాటా కార్యదర్శి జి నారాయణరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాటా సభ్యులను ఎమ్మెల్యే సుధాకర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబును వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి లను నాటా సభ్యులు సత్కరించారు. నాటా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఏపీ తెలంగాణ రాష్ట్రాల్లో ఐదు కోట్ల రూపాయలతో 40 కేంద్రాలలో విస్తృత సేవలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి విజయ జడ్పిటిసి దుంపా రమణమ్మ ఎంపీడీవో డిఎస్వీ ప్రసాద్ తాసిల్దార్ ఎస్ శ్రీనివాసరావు నాటా సభ్యులు రాజీవ్ రెడ్డి పార్థసారధిరెడ్డి కే.రామకృష్ణ ప్రేమ్‌రెడ్డి శ్రీధర్ రెడ్డి సొసైటీ చైర్ పర్సన్ దుంపా యలమందరెడ్డి వైసిపి యువ నాయకులు దుంపా ఇంద్రసేనారెడ్డి స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి వివిధ గ్రామాల సర్పంచులు బి శైలజ ఓ బలరామిరెడ్డి ఎస్ పుల్లయ్య సొసైటీ ఎండి పివి సుబ్బారావు సిండికేట్ బ్యాంక్ మేనేజర్ కె సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే 'నవరత్నాలు'

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని నరవ గ్రామపంచాయతీ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా నేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నరవ గ్రామపంచాయతీ సర్పంచ్ బండి శ్రీనివాసులు, ఆయన సోదరులు బండి వెంకటస్వామి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ బండి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, రైతు పక్షపాతిగా రైతు నేతగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరవ గ్రామ పంచాయతీ సచివాలయ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అన్ని వర్గాల నుంచి ఆశీర్వాదం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజల ఆరాధ్య దైవం జగన్మోహన్‌రెడ్డిని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్ల సుబ్రమణ్యం, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల సెంటర్ నందు గల వైయస్ విగ్రహం వద్ద జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరాధ్య దైవం జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్రంలో సుభిక్షమైన పరిపాలన అందిస్తూ అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు పొందుతున్న మన ప్రియతమ నాయకుడు ప్రజా సేవకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని సంక్షేమ పథకాలను ఎంతోమంది అవహేళన చేస్తున్నప్పటికీ ప్రజా సంక్షేమ తన దేయమని ఈ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించిన ఏకైక సాధకుడని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, యూత్ అధ్యక్షులు తాతపూడి నాని, జిల్లా కార్యవర్గ సభ్యులు గజ్జల నాగేశ్వరరావు, సర్పంచులు, పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బుజ్జి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలో సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను కోవిలంపాడు సచివాలయం ఆవరణంలో కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం సచివాలయ సిబ్బంది సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ వైసీపీ ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, వైసీపీ నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఆర్ అహ్మద్‌బాషా, బలభద్ర జాన్‌బాబు, ఎస్‌కె మస్తాన్, ఎస్‌కె ఖాదర్‌బాషా, ఎస్‌కె జిలాని, ఎస్‌కె గఫూర్, రాజారత్నం, ఎస్‌కె అబ్దుల్, ఎస్‌ఆర్ నాగూర్‌బాబు, ఎస్‌కె నజీర్‌బాషా, షాబాని బాషా, అంగిరేకుల రసూల్, గోను రాజశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబంలో ఆనందం

విశాలాంధ్ర-రాచర్ల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ కేకు కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పంచిపెట్టి సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పేద కుటుంబాలలో వెలుగు నింపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ మంథన్ పోటీల్లో పేరాల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-చీరాల : వివిఎం 2022-23 పరీక్షలు రాష్ట్ర స్థాయికి ఎన్నికైన పేరాల హైస్కూల్ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన విజ్ఞాన ప్రసార్, ఎన్సీఈఆర్టీ, విజ్ఞాన భారతి వారిచే నవంబర్ నెల 27వ తేదీ నిర్వహించిన జాతీయ ప్రతిభాన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వివిఎం)లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారని ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎన్నికైన విద్యార్థులు అచ్యుత సోమనాథ్, దిడ్ల మనోజ్‌లని పాఠశాలలో జరిగిన సమావేశంలో అభినందించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కె రాజేంద్రప్రసాద్, వై గాంధీ, శ్రీనివాసులు, వెలుగొండారెడ్డి, కృష్ణమోహన్, ప్రసన్న కుమారి, సుశీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు గారు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. గిద్దలూరు లోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న జన్మదిన వేడుకల్లో బాధితులకు ఎమ్మెల్యే అన్నా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యమన్నారు. అనంతరం బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 34 మంది బాధితులకు రూ.30 లక్షల 74 వేల చెక్కులు ఎమ్మెల్యే అన్నా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశస్థాయిలో గుర్తింపు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50 పుట్టినరోజు వేడుకలు అటహాసంగా జరిగాయి. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ కేక్ కట్ చేసి జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డివిఎస్ నారాయణరావు, టిఎంసి రఘు, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావ్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, రంగనాయకులరెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ ఫెల్లోషిప్పుల నిర్వహణపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలోను విశ్వవిద్యాలయ విద్యార్థులకు మరియు పరిశోధన పట్టభద్రుల నైపుణ్యాభివృద్ధి జిల్లా స్థాయిలో పెంపుదలచేయు అవకాశాల కల్పనకు మహాత్మ గాంధి జాతీయ ఫెల్లోషిప్పుల కార్యక్రమం అమలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్యక్రమం క్రింద ఆర్థిక సహాయం పొందిన విద్యార్థుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర నైపుణ్యాభివృది, పరిశ్రమల స్థాపన శాఖ సహాయక మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమాధానమిస్తూ దేశంలో విశ్వవిద్యాలయ విద్యార్థుల మరియు పరిశోధన పట్టభద్రుల నైపుణ్యాభివృద్ధి జిల్లా స్థాయిలో పెంపుదల చేయు ముఖ్య ఉద్దేశ్యంతో మహాత్మ గాంధి జాతీయ ఫెల్లోషిప్పుల/ఉపకార వేతన సహాయం కార్యక్రమాన్ని 2 సంవత్సరాలు అమలుచేయుటకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు పరిశ్రమల స్థాపన శాఖ వారు బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంటుతో వప్పందం చేసుకున్నారని, మొదటి సంవత్సరంలో నెలకు రూ.50,000/- రెండవ సంవత్సరంలో రూ.60,000/- ఉపకార వేతనం చెల్లించబడునని తెలిపారు. మొదటి దశలో గుజరాత్, కర్నాటక, మేఘాలయ, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో అమలుపరచుటకు 2020 మార్చి 8న ప్రారంభించబడిన ఈ కార్యక్రమం ఏడాది మార్చి 5న పూర్తయిందని మరియు ప్రజా విధానం, నిర్వహణ అంశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయబడ్డాయని తెలిపారు. రెండవ దశలో 9 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ల వప్పందంతో దేశంలోని మిగతా 33 రాష్ట్రాలలో ఈ కార్యక్రమం గత ఏడాది అక్టోబర్ 25 న ప్రారంభించబడి, 608 మంది విద్యార్థులతో విస్తరించడం జరిగిందని తెలి పారు. రెండవ దశలో ఈ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు, ప్రకాశం, పశ్చిమ గోదావరి, వై. ఎస్. ఆర్. కడప, కృష్ణ, నెల్లూరు, అనంత పూరు, గుంటూరు, విశాఖపట్నం, తూర్పు గోదావరి, విజయనగరం మరియు చిత్తూరు జిల్లాల నుండి 12 మంది విద్యార్థులు నియమించబడ్డారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

సీఎం జన్మదిన వేడుకల్లో భగ్గుమన్న విభేదాలు

జడ్పీటీసీ వర్సెస్ ఎంపీపీ

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండలంలోని అన్ని పంచాయతీలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక బస్టాండ్ కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీపీ వర్సెస్ జెడ్పిటిసికి ఉన్న అంతర్గత విభేదాలు వల్ల ఎవరికి వారు విడివిడిగా సీఎం జన్మదిన వేడుకలు జరిపారు. ముందుగా ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించి తర్వాత కేక్ కట్ చేశారు. అనంతరం జడ్పిటిసి సభ్యురాలు వెన్నాఇందిరా హనుమారెడ్డిలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి ఎవరికి వారు బల నిరూపణ చేసుకొని ఉపన్యాసాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేతగుడిపి గ్రామపంచాయతీ సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కౌన్సిలర్ సభ్యుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, గ్రామ ఉపసర్పంచ్ వి సత్యనారాయణ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, కలుజువ్వలపాడు మందా కొండారెడ్డి, తర్లు పాడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు కోలగట్ల రామకృష్ణారెడ్డి, వెన్నా ఈశ్వర రెడ్డి, కోలగట్ల వీరారెడ్డి, తవణం వెంకటేశ్వర రెడ్డి, పాడతరపు కాశయ్య, గన్నేపల్లి బ్రహ్మయ్య, కే రామకృష్ణారెడ్డి, కే నారాయణ రెడ్డి,సుశీల, వై లక్ష్మమ్మ సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులకు పెద్దపీట వేసిన వైసీపీ ప్రభుత్వం

ఎంపీపీ బెజవాడ పెద్ద గురువయ్య

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రజా నేత ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై విమర్శలు చేసే స్థాయి తమది కాదని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు రాజు గుర్తుపెట్టుకోవాలని పెద్దారవీడు ఎంపీపీ బెజవాడ పెద్ద గురువయ్య అన్నారు. బుధవారం నాడు హనుమాన్ జంక్షన్ కుంటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మంగళవారం నాడు ఎర్రగొండపాలెం పట్టణంలో ఐక్య క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రాజు వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డ విషయం తెలిసిందే. ఆయన చేసిన విమర్శలకు ఎంపీపీ పెద్ద గురవయ్య మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను ఇంటి ముందుకే తీసుకుని వచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. అదేవిధంగా టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే చింతమనేని గతంలో దళితులను అవమానం పరిచిన సంఘటనలు ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేయడం జరిగిందని మరొకసారి నోరు పారేసుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అనంతరం సుంకేసుల సర్పంచ్ గుద్దే పోగు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిపై మరియు మా మంత్రి సురేష్ పై అనవసరమైన విమర్శలు చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఏదైనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొంటే ఆ కార్యక్రమం చూసుకొని గౌరవంగా వెళ్లాలని ఇలాంటి అవాకులు చవాకులు పేలిస్తే భయపడే ప్రసక్తి లేదని స్థాయిని

బట్టి టిడిపి నాయకుడు రాజు మాట్లాడితే బాగుంటుందని మండిపడ్డారు. సర్పంచి బలుసుపాటి నాగరాజు, నాయకుడు లింగాల ఇశ్రాయేలు మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి జగన్ను కానీ మంత్రి సురేష్ పై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయడంతో పాటు దళితులకు పెద్దపీట వేయడం జరుగుతుందని నోటికొచ్చిన విధంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని దేనికైనా సిద్ధమేనని సవాలు విసిరారు.అలాగే టిడిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. జడ్పిటిసి సభ్యులు ఏర్వ చలమారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు బెజవాడ అదాం, పాలగిరి రామాంజనేయరెడ్డి, తోకల ఆవులయ్య, కంచర్ల సుబ్బయ్య, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిటిసిలు ఉప్పలపాటి పెద్ద కాశయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య, పాల్గొన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 466 మంది విద్యార్థులకు అందజేసేందుకు ట్యాబ్లు సిద్ధంగా ఉన్నాయని ఎంఇఓ శామ్యూల్ జాన్ అన్నారు. వీటిని 2 రోజుల్లో విద్యార్థులకు నూరుశాతం పంపిణీ చేస్తామన్నారు. బైజుస్ కంటెంట్‌తో విద్యార్థులు విద్యాప్రమాణాలు మెరుగుఅవుతాయని ఆయన తెలిపారు.

వివాహ వేడుకల్లో మద్దిశెట్టి రవీంద్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర బుధవారం మండలంలోని కొర్రపాటి వారి పాలెం గ్రామంలో పర్యటించారు. ఆయన గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కొర్రపాటి రామారావు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ మాజీ దర్శి ఏఎంసీ చైర్మన్ ఎడమ కంటి వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మాజీ జెడ్పిటిసి లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, కాలేశావలి, మేకల చార్లెస్ సర్జన్ ,పులి ప్రసాద్‌రెడ్డి, వై శ్రీనివాస్‌రెడ్డి, దర్శి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శరత్, వైసీపీ నాయకులు విష్ణు, ఎలమందరావు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోగల గుంటి గంగ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. కందుకూరు ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్‌రెడ్డి, దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణలో 22 జూలై 2022 నుండి 21 డిసెంబర్ 2022 వరకు 5 నెలల కాలానికి సంబంధించి 4,07, 193 రూపాయల ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కోట శ్రీనివాసరావు, దేవాలయ ట్రస్టు కమిటీ సభ్యులు చలువాది సింగయ్య పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నాడు నేడు - 2లో భాగంగా 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మిరామసుబ్బారెడ్డిలు, కళాశాల ప్రిన్సిపల్ సరోజతో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ విద్యార్థులతో కలిసి మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డివేలకోట్ల రూపాయలువెచ్చిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ పయనించాలని సూచించారు. కార్యక్రమంలో తర్లుపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పల్లెపోగు వరాలు, స్థానిక నాయకులు మందా కొండారెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మిరపలో నల్లి నివారణకు పెద్ద ఉల్లి రసం వాడండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మిరపపైరులో నల్లి పురుగు ఆశించిందని దాని నివారణకు పెద్ద ఉల్లి పాయ రసం వాడాలని ప్రకృతి వ్యవసాయ ఎస్‌డిఏ వెంకటరమణ తెలిపారు. మండలంలోని పసుపు గళ్ళ గ్రామంలో గల డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డిఏ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు మిరప తోటలు సాగు చేశారని ఆ పైర్లపై నల్లి పురుగు ఆశించిందని చెట్లు ముడతగా మారాయని వాటి నివారణకు పెద్ద ఉల్లిపాయల 6 కిలోలు 100 గ్రాములు పసుపు పొడి 100 గ్రాముల కుంకుడు కాయలను తీసుకొని పెద్ద ఉల్లిపాయలను పేస్ట్ చేసి10పది లీటర్ల నీటిలో కలపాలి, 100 గ్రాముల కుంకుడు కాయల పొడిని రెండు లీటర్ల నీటిలో వేసి ఒక రాత్రంతా ఉంచి ఉదయాన్నే వడపోసి ఆ ద్రావణంలో 100 గ్రాముల పశువు పొడిని కలిపి తయారైన ద్రావణమును 100 లీటర్ల నీటిలో కలిపి ఉదయం కానీ సాయంత్రం కానీ పైర్లపై పిచికారి చేసినట్లయితే నల్లి పురుగు ముడత తగ్గుతుందన్నారు, గతంలో పూరిమెట్ల , శంకరాపురం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా వాడడం జరిగిందని మంచి సతాలితాలు వచ్చాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీ ఏఏ స్వాతి భాయి పాల్గొన్నారు.

తేజ వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోగల గుంటి గంగ క్షేత్రంలో ఉన్న తేజ వయో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తాళ్లూరు మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వర్గానికి చెందిన వైసీపీ నాయకులు పి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, బియ్యం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, తాళ్లూరు-2 ఎంపీటీసీ వై ప్రభుదాసు, వైసీపీ నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి, శ్రీను ,అంజిరెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ యువజన ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, హరి, వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటేశ్వరరెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

బాలిక వైద్యానికి రూ.లక్ష అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాలిక శాన్వీక తక్షణ వైద్య అవసరాల కోసం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ లక్ష రూపాయల చెక్కును బుధవారం ఆమె తల్లి నిషిత కుమారికి అందించారు. 8 ఏళ్ల తన బిడ్డ పరిస్థితిని నిషిత కుమారి మంగళవారం దర్శి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి వివరించారు. నెలకు రెండుసార్లు రక్తమార్పిడి చేయించాల్సి వస్తోందని, దీనికి 12 వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని చెప్పారు. బోన్ మ్యారో శస్త్ర చికిత్సకు సుమారు 30 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని, తమ కుటుంబానికి సహాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, పూర్తిస్థాయి సహాయం చేస్తామని ముఖ్యమంత్రి ఆమెకు హామీ ఇచ్చారు. తక్షణ వైద్య అవసరాల కోసం ఆర్థిక సహాయం చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో బిడ్డతో సహా బుధవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన నిశిత కుమారికి కలెక్టర్ లక్ష రూపాయల విలువైన చెక్కును అందించారు. పూర్తిస్థాయి వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మరింత సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమెకు భరోసా ఇచ్చారు.

నాణ్యమైన విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో చదువుకుంటున్న వారికి నాణ్యమైన విద్య అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్టుతో కూడిన ట్యాబుల పంపిణీ రాష్ట్రస్థాయి కార్యక్రమం బుధవారం బాపట్ల జిల్లా చుండూరు మండలం ఎడ్లపల్లిలో జరిగింది. దీనికి అనుబంధంగా జిల్లాస్థాయి కార్యక్రమం ప్రకాశం భవనంలోని స్పందన హాల్లో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలలకు తగినట్లుగా సబ్జెక్టులతో కూడిన ట్యాబుల పంపిణీ చేపట్టడమే దీనికి నిదర్శనమని చెప్పారు. ఈ క్రమంలో జిల్లాలో 25 వేలకు పైగా ట్యాబులు పంపిణీ చేయబోతున్నామని తెలిపారు. వీటిలో 2200 పైగా ట్యాబులను ఉపాధ్యాయులకు ఇవ్వగా, మిగతావి విద్యార్థులకు పంపిణీ చేస్తామని వివరించారు. గురువారం నుంచి మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజాప్రతినిధుల సమక్షంలో వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒక్కో ట్యాబు ఖరీదు రూ.16 వేలకు పైగా ఉందని, దీనికి అదనంగా రూ. 15 వేలకు పైగా విలువైన సబ్జెక్టు కంటెంట్ ను వీటిలో నిక్షిప్తం చేసి పూర్తి ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయబోతున్నామని చెప్పారు. విద్యార్థులలో విషయ పరిజ్ఞానాన్ని పెంచడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇప్పటికే అమ్మఒడి, విద్యా కానుక, పాఠశాలలలో నాడు - నేడు కార్యక్రమాలతో విద్యారంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడేలా తెలుగు - ఇంగ్లీషు భాషలతో కూడిన పాఠ్యాంశాలను నిక్షిప్తం చేసి ట్యాబులను కూడా పంపిణీ చేసేలా నిర్ణయం తీసుకుందని అన్నారు. వీటిని వినియోగించుకుని మరింతగా ప్రతిభను పెంచుకోవాలి కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా విద్యాశాఖ అధికారి బి. విజయభాస్కర్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-చీరాల : పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డని దేశానికే ఆదర్శంగా తన పథకాల ద్వారా నిలుస్తున్నాడని, గడప గడపకు ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లే విధంగా గ్రామ సచివాలయాలు నిర్మించి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లిన ఘనత బహుశ భారతదేశంలోనే జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణీ, మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. వైస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి మరియు చీరాల వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మరియు వైస్ చైర్మన్ జైసన్ బాబు అధ్యక్షతన చీరాల గడియార స్తంభం సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలుతో అభిషేకం చేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కోసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడివలస దేవరాజు, చుండూరు వాసు మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రభుత్వం విద్య, వైద్యం పై దృష్టి సారించి పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టించిన ఘనత జగన్మోహన్ రెడ్డికె చెందుతుందని అన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ,నాణ్యమైన వైద్యాన్ని పేదలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, గవిని శ్రీనివాసరావు, మల్లి రామకృష్ణ, కొండ్రు బాబ్జీ,కట్టా చంద్ర, కాగితాల ప్రకాష్, దామర్ల శ్రీకృష్ణ, ఖాబిర్, బుర్ర మురళీకృష్ణ, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్, కంప అరుణ్, ఎబినేజర్, కీర్తి వెంకట్రావు, ఉల్లిపాయ సుబ్బయ్య, సుభాని, అరుణ్, వాసు మల్ల బ్రదర్స్, గోసాల అశోక్, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి గడపకు ప్రభుత్వ పథకం

విశాలాంధ్ర-తాళ్లూరు : నవరత్నాల అమలుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కే దక్కుతుందని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు, కొర్రపాటివారిపాలెం గ్రామాలలో బుధవారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకులను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడమ కంటి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పిటీసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరీముల్లా, మాజీ జెడ్పిటిసి లోకి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ,సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, కాలేశా వలి, వైసీపీ నాయకులు వై శ్రీనివాస్‌రెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, దర్శి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శరత్, ఎల్లమందరెడ్డి, దేవదానం ,బాపిరెడ్డి సుబ్బారెడ్డి, తూము రవికుమార్, ఎలమందారావు, విష్ణు, సుమలత శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడమే కాక భారీ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రజా సంక్షేమ రథసారది జగన్

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజా సంక్షేమ పథకాల రథసారథి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని రాచర్ల రోడ్డులో వైసీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు బంగారు శీనయ్య గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణలో భారీ కేక్ ను కట్ చేసి జగనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన అభిమానులకు ప్రశంసా పత్రాలను అందచేశారు.అనంతరం మహిళలకు చీరలు పంపిణీ, గిద్దలూరు లోని శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో,జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రాష్టంలో మన జగనన్న ప్రతి పేదింటి ప్రజల పెద్ద కొడుకుగా, అవ్వాతాతల ముద్దుల మనవడిగా, ఆడపడుచులకు అన్నగా, విద్యార్థులకు మేనమామగా,రైతుల పాలిట ఆపదారేదవుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాదీపంగా పేరు పొందారన్నారు. దివంగత నేత రాజన్న ఆశయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న జనహృదయ నేత అని కొనియాడారు.నియోజకవర్గ పరిశీలకులు శీనయ్య మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.మనమందరం రాబోయే ఎన్నికల్లో జగనన్న కు అండగా నిలుద్దామన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని సచివాలయాల్లో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య,వైస్ చైర్మన్ ఆర్ది రామకృష్ణ, ఖాతా సరిత, జడ్పిటిసి మడత మధుసూదన్ రావు,ఎంపీపీ కడప లక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ కోటా నరసింహులు,వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్లు సిహెచ్ రంగారెడ్డి, జెవినారాయణ, సూరిబాబు, మోహన్ రెడ్డి, రాష్ట్ర గౌడ సంఘ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్,కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలీ, బొర్రా కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు,వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు అటవీశాఖ, సిబ్బంది వైద్య సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానేత రాజన్న ముద్దుబిడ్డ వైస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు హనుమంతునిపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయం సావిత్రి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జనరంజక పాలన అందిస్తూ బడుగు బలహీన, వర్గాలకు అండగా నిలుస్తూ,విద్యార్థులు, నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచి,నేడు 50వ వసంతంలోకి అడుగిడుతున్న మన జగనన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అమ్మఒడి, నాడు నేడు,రైతు భరోసా లాంటి ఎన్నో పథకాలు అందిస్తూ యావత్ భారత దేశానికీ ఆదర్శంగా నిలిచారని, ఆయనపాలనలో ఆంధ్ర ప్రదేశ్ సర్వోతోముఖాభి వృద్ధి చెందుతుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బెంజిమెన్ శోభ, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మహిళా మండల అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్ కత్తి రాజారావు, గురు ప్రసాద్, ఆదినారాయణ, తిరుపతయ్య, మధు మరియు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న మాటే వేదం...

విశాలాంధ్ర - శింగరాయకొండ : రానున్న 30 సంవత్సరాలు కూడా జగన్ ముఖ్యమంత్రిగా ఉండాలని తనతో సహా పేద ప్రజలందరూ కోరుకుంటున్నారని, ముఖ్య మంత్రిగా మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయనపాటుపడాలని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆకాంక్షించారు. జగనన్నమాటే వేదంగా తామంతా నడుస్తామని రానున్న ఎన్నికల్లో కొండెపి నియోజకవర్గంలో వైసిపి విజయబావుటా ఎగరేస్తామని వరికూటి పేర్కొన్నారు. స్థానిక కందుకూరు రోడ్డులో పట్టణపార్టీ అధ్యక్షులు పటేల్ ఆధ్వర్యంలో వైఎస్‌జగన్ పుట్టినరోజువేడుకలు ఘనంగా నిర్వహించారు.

పేదల యెడల జాలి చూపాలి

విశాలాంధ్ర-చీరాల : పేదల ఎడల జాలి,దయ,కరుణ కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని,ఎదుటి వారి ఎడల దాతృత్వం కలిగి తోటి వారికి సహాయ పడే గుణం కలిగి ఉండాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. చీరాల పట్టణపరిధిలోని ఎన్ ఆర్ పిఎం హైస్కూలు ఆవరణలో కమ్యూనిటీ " క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి, వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవసోదరి, సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు క్రీస్తును చూపిన బాటలో నడుచుకోవాలని,ప్రతీ ఒక్కరు ఐక్యతగా కలిసి మెలసి జరుపుకొనే పర్వదినం క్రిస్మస్ అని, కులమతాలకు అతీతంగా ప్రపంచ దేశాలు జరుపుకొనే పండుగ క్రిస్మస్ ఒక్కటేనని అన్నారు. మనకు ఉన్నదానిలో ఇతరులకు సహాయం చేయాలన్నారు.

ఈవో రూఫస్‌కుమార్ సస్పెండ్

నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డట్టు ఆరోపణ

అధికారుల విచారణలో నిర్ధారణ

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానపు పూర్వపు ఇవో రూఫస్‌కుమార్‌ను సస్పెండ్‌చేస్తూ దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఎసి మాధవి నిర్ధారించారు. శింగరాయకొండ దేవస్థానం నిధుల విషయంలో అవినీతికి పాల్పడ్డట్లు అధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు. ఇవోగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకుని ఇటు భక్తుల నుండి, అటు ఉద్యోగుల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొన్న రూఫస్‌కుమార్ చివరకు సస్పెండ్ అయ్యారు. పాత శింగరాయకొండ దేవస్థానంతో పాటు, మంగమూరు, భైరవకోన దేవస్థానాలలో సైతం ఆయన అవినీతి కార్యకలాపాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. 2021 డిసెంబర్ 8న పాతశింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇవోగా బాధ్యతలు చేపట్టిన రూఫస్‌కుమార్ 2022 జులైలో ఇక్కడి నుండి బదిలీ అయ్యారు. దేవస్థానం భూములను ఇతరులకు అమ్మేసేందుకు ప్రయత్నించడం, ఉద్యోగుల మధ్య కొట్లాటలకు కారణం కావడం, దేవస్థానం వేలంపాటలను నియమాలకు అనుగుణంగా జరపకపోవడం, నిధుల్లో 15లక్షల రూపాయలు దుర్వినియోగం కావడం వంటి పలు అంశాలకు రూఫస్ కుమార్ బాధ్యత వహించాల్సి వచ్చింది. దుర్వినియోగం అయిన సొమ్ము రికవరీ చేయడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తామని అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు. దుర్వినియోగం అయిన సొమ్మును తిరిగి రాబడతామని మాధవి నిర్ధారించారు.

జగన్‌కు 98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి 1998 క్వాలిఫైడ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్వాలిఫైడ్ నాయకులు మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా అన్యాయానికి గురై తీవ్ర నిరాశ నిస్పృహల్లో పేదరికంలో మగ్గుతున్న 98 క్వాలిఫైడ్ బ్రతుకుల్లో వెలుగు నింపుతూ వారికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ క్వాలి ఫైడ్ ఉపాద్యాయులు సిహెచ్ తిరుపతిరెడ్డి, బి మధుసూదనరావు, అబ్దుల్ రసూల్, రవికుమార్, రంగారావు, టి శ్రీనివాస్ రెడ్డి, అప్పయ్య పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బల్లికురవ : సంక్షేమ పథకాల సృష్టికర్త పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతూ తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పొరుగు రాష్ట్రాలకు సైతం ఆదర్శవంతంగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల.పేరయ్య అన్నారు.బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. పేరయ్య మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసి, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాల క్యాలెండర్ ముందుగానే ప్రకటించి చెప్పిన టయానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూడా జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతల ఆంజనేయ శ్రీనివాస్ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,నక్కబొక్కలపాడు సర్పంచి ధూళిపాళ్ల.బులిరామయ్య,గుంటుపల్లి సర్పంచ్ మాదాల కృష్ణకుమారి శివన్నారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, బండి గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని బుధవారం మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీవో నారాయణరావు అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,యక్కంటి శ్రీనివాసులురెడ్డి, భవనం కృష్ణారెడ్డి, కస్తాల బాలాజీ, కస్తాల బేబీ, ఆదినారాయణ, కత్తి రాజారావు, సీసీ షేక్ జిలాని, మరియు మండల సీసీలు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆటల పోటీల నిర్వహణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల విద్యార్థి, విద్యార్థులకు బాల్ బ్యాడ్మింటన్, సెటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, నాయకులు బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగినది. పాఠశాలలో నిర్వహించిన "బాల్ బ్యాడ్మింటన్ బాల, బాలికలకు, మరియు "సెటిల్ బ్యాడ్మింటన్" బాల, బాలికలకు అలాగే "క్రికెట్" బాలురకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ గంట రమణారెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక, ఎంపీపీ గుమ్మ పద్మజ, జెడ్‌పిటిసి బి లతాబాయి, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ సలాం మరియు ఫిజికల్ డైరెక్టర్ పి. రామానాయక్, ఎస్ సుబ్రహ్మణ్యం మండల వైసీపీ నాయకులు పవన్, లాలు నాయక్, పఠాన్ వహబ్ ఖాన్, ఉప సర్పంచి దూదేకుల రసూల్, జోగి వెంకటనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అమూల్య అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. కొమరోలు మండలంలోని బాలినేనిపల్లి బొద్దువానిపల్లి పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డెస్కులు పంపిణీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమూల్య, శ్రీనివాసులు రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను పుల్లలచెరువులో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మండల వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో భాగంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ కన్వీనర్ బోగోలు సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్షేమసారథి వైఎస్ జగన్ అని అన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో పలువురు యువకులు రక్తదానం చేశారు. వేడుకల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా తాలూకా స్థాయి వైయస్ జగనన్న క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, కావలి నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మెన్ ఆనం అరుణమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేసి చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం సిఎం సహయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. అలాగే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. విద్యాకానుక కింద జిల్లా స్థాయిలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం కావలి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ముందుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్బగా విద్యార్థుల నడుమ జన్మదిన కేక్‌ను కట్ చేయడం జరిగింది. హ్యాపీ బర్త్ డే జగన్ మామయ్య అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, డీఈఓ, అర్‌డిఓ, ఉపాద్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అప్పుల ఊబిలో రాష్ట్రం

విశాలాంధ్ర-యద్దనపూడి :

ఆంధ్ర రాష్ట్రం వైసీపీ పాలనలో అప్పుల ఊబిలో చిక్కుకున్నదని మండల టిడిపి అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి, గ్రామ టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరావు అన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఇదే మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం యద్దన పూడిలో నిర్వహించారు. రాష్ట్ర ప్రజానీకం సంతోషంగా ఉండాలటే టిడిపి అధికారంలో రావాలనే ఈ రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు.